క్లుప్తంగా

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



తిరుమల విద్యాసంస్థలో సంబరాల్లో విద్యార్థులు

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలస తిరుమల విద్యాసంస్థలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా కమ్మల పాకలు నిర్మించి... ఎద్దుల బండ్లు, బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆవు పిడకలతో భోగి మంట వేశారు. కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్లు కేఎస్‌వీవీ సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, ఇ.మృత్యుం జయరావు, నిర్మల పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత



బీమా పరిహారం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ హనుమంతురావు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు ఆర్‌జీకే కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన నల్ల కుమార్ భార్య వరలక్ష్మికి వైఎస్సార్ బీమా నగదు రూ.10 వేలు అందజేశారు. బుధవారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో 76వ నంబరు సచివాలయం సెక్రటరీ పురుషోత్తం, ధర్మరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గాయత్రి, వాండ్రాసి శ్రీను, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థినుతో స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసరావు

భీమునిపట్నం: భీమిలి సమీపంలోని కీతినిపేట వద్దనున్న సన్‌స్కూల్ విద్యార్థులు జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. నాలుగు రోజుల క్రితం ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఈ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఎస్.నిహారిక, 8వ తరగతి చదువుతున్న జి.నిఖిత ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 11 నుంచి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్‌లో జరగబోయే జాతీయ పోటీల్లో వీరు పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాలలో వీరిని డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు బుధవారం అభినందించారు. జాతీయ పోటీల్లోనూ ప్రతిభ చూపి గెలవాలని కోరారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న హిందీ విద్యార్థులు

తగరపువలస: అంతర్జాతీయ హిందీ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు బుధవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గంటా సూకరాజు నివాళులర్పించారు. హిందీ భాష ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



లబ్ధిదారులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



జ్యూట్‌మిల్లు కల్యాణ మండపం వద్ద వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: రాష్ట్రంలో ప్రతీ పేదవానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, అందుకే ఆరోగ్యశ్రీ ద్వారా అందించే వైద్య సేవల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చిట్టివలస వార్డు సచివాలయం పరిధిలోని జ్యూట్‌మిల్లు కల్యాణమండపంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం' బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన తర్వాత వైద్య ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతీ గడపకు వెళ్లి అందరూ వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైతే మందులు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. 'నాడు – నేడు' ద్వారా వైద్యశాలల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రజలకు వైద్యసేవలు అందించడం మహా పుణ్యకార్యమన్నారు. దీనిని ఆరోగ్య, వైద్య సిబ్బంది దైవ కార్యంగా భావించి సేవలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు మందులు, కేస్‌షీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, భీమిలి జెడ్పీ బి.రాము, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర రెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఉప్పాడ నాగేశ్వరరావు, జీవీ రమణ, కొప్పల రమేష్, జీరు సుజాత, పందిరి విజయ్, గంట్రేటి ఈశ్వరరావు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, వెంపాడ వెంకటరమణ, చిల్ల ప్రమీల, శీరపు నరసింహారావు, నీలాపు రామిరెడ్డి, కొప్పల కృష్ణ, మద్ది మహాలక్ష్మి, జీరు పద్మ, చిల్ల కృష్ణవేణి, దుర్రి రామయ్యమ్మ, గిడుతూరి మురళి, వంశీరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, వైద్యురాలు సుష్మిత, ఎంపీహెచ్‌వో ఎచ్చెర్ల హరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు

ఆరోగ్య సురక్ష మంచి అవకాశం

కొమ్మాది: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' మంచి అవకాశమని కార్పొరేటర్ లొడగల అప్పారావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు చినరుషికొండ సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 7 రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారని, అదేవిధంగా ఆరోగ్య శ్రీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వ వైద్యులు చేరుకుని వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం పలువురు వృద్ధులకు కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు గుడ్ల పోలిరెడ్డి, ఉప్పులూరి గోపి, ఎరుపిల్లి అప్పలరాజు, రమణమూర్తి, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ: అందరి మోముల్లో ఆనందాలు నిలవాలన్నా, ప్రజా సంక్షేమం కొనసాగాలన్నా సీఎం వైఎస్ జగన్‌మోహనర్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆయనకు, ప్రభుత్వానికి ప్రజలంతా ఎల్లవేళలా అండగా నిలవాలని కోరారు. బుధవారం సాయంత్రం జీవీఎంసీ 6వ వార్డు రిక్షా కాలనీ, వసంత విహార్ అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీతోపాటు పరిసర ప్రాంతాల్లోని నివాశాల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కారానికి భరోసా ఇస్తూ, వారికి ప్రభుత్వం ద్వారా జరిగిన మేలుకు సంబంధించిన సంక్షేమ పథకాల పత్రాలు అందజేశారు. ప్రతిపక్షాల కుట్రలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక మాట్లాడుతూ కన్న బిడ్డవలే ప్రతి నెలా ఇంటికి పింఛన్, రేషన్ వంటివి సీఎం జగన్‌మోహన్ రెడ్డి పంపిస్తున్న విషయాన్ని ఎవ్వరూ మరిచిపోవద్దన్నారు. ఇక్కడ కల్యాణ మండపం నిర్మాణం, రిక్షా కాలనీ నుంచి హైవేకి రోడ్డు ఏర్పాటు చేయాని, అది పూర్తయ్యే లోపు తాత్కాలికంగా కాలిబాట ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ భారీ విగ్రహం ప్రారంభానికి తరలి రావాలని పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ గాదే రోశిరెడ్డి, జోగారావు, వరలక్ష్మి, కొండమ్మ, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సియాద్రి కనకరాజు, పిళ్లా రమణ, వీవీ నరసింహారావు, శివ, మంగవేణి, వరలక్ష్మి, సూరిబాబు, అప్పారావు, జిల్లా నాయకులు పిళ్లా సూరిబాబు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు పీకేఎం పాత్రుడు, ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

సాక్షి ఎఫెక్ట్..



సంగివలస - పాండ్రంగి రహదారిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేసిన అక్రమ నిర్మాణం

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు సంగివలస – పాండ్రంగి రహదారిని ఆనుకుని ఇటీవల చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని సచివాలయ టౌన్ ప్లానింగ్ కార్యదర్శి సాయిగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం సాయంత్రం తొలగించారు. ఈ ప్రాంతంలో సర్వే నంబర్ 90లో ఇటీవల దుకాణాలు నిర్మించిన యజమాని... పక్కనే రోడ్డు స్థలాన్ని ఆక్రమించి రెండు దుకాణాలు నిర్మించాడు. స్థానికులు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినా స్పందించకుండా రాత్రికి రాత్రి దుకాణాలు నిర్మించి, షట్టర్లు బిగించి, పెయింటింగ్ పనులు కూడా పూర్తి చేశాడు. దీనిపై 'నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు' పేరుతో సాక్షిలో ఈ నెల 5న ప్రచురించిన వార్తకు భీమిలి జెడ్పీ బి.రాము స్పందించారు. వీటిని తక్షణమే కూల్చేయాలని ఆదేశించినా సిబ్బంది కాలయాపన చేశారు. ఎట్టకేలకు దీనిపై జెడ్పీ బుధవారం ఆరా తీయగా... అక్రమ నిర్మాణాలు తొలగించలేదని ఆయన దృష్టికి రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బంది స్పందించి సాయంత్రానికి తొలగించారు.

చంద్రంపాలెం హైస్కూల్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి

రూ. 2.50 కోట్లతో త్వరలో నిర్మాణం



మాట్లాడుతున్న ముత్తంశెట్టి ప్రియంక

మధురవాడ: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మధురవాడ జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు జీవీఎంసీ వైఎస్సార్‌సీపీ చీఫ్ విప్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక తెలిపారు. పీఎం పాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆమె కార్పొరేటర్ అప్పారావు, జీవీఎంసీ 5, 6, 7 వార్డుల పార్టీ అధ్యక్షులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు, ప్రజలు రోడ్డు దాటే క్రమంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో కొందరు ప్రమాదాలకు గురవుతున్న విషయం తమ దృష్టికి రావడంతో తాను పలుమార్లు జీవీఎంసీ సమావేశాల్లో లేవనెత్తడంతోపాటు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ విషయాన్ని జీవీఎంసీ, హైవే అధికారుల దృష్టికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తీసువెళ్లి, చర్చించి నిధుల మంజూరులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు పీపీపీ పద్ధతిలో పనుల నిర్వహణకు రూ 2.50 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ బ్రిడ్జి వల్ల పాఠశాలలో ఉన్న 3,706 మంది విద్యార్థులతోపాటు మరో లక్ష మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులకు ఈ నెల 12న శంకుస్థాపన చేస్తామని, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, కలెక్టర్ మల్లికార్జున హాజరవుతారని తెలిపారు. సమావేశంలో అవంతి విద్యా సంస్థల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ 6వ వార్డు గౌరవ అధ్యక్షుడు గాదె రోశిరెడ్డి, 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, నాయకులు పిల్ల సూరిబాబు, పోతిన ఎల్లాజీ పాల్గొన్నారు.

12న లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేత



లబ్ధిదారులకు అందజేయడానికి మధురవాడ సుద్దగెడ్డ వద్ద సిద్ధం చేసిన టిడ్కో ఇళ్లు

మధురవాడ: ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్న టిడ్కో ఇళ్లు సంక్రాంతి పండగ ముందే లబ్ధిదారులకు అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మధురవాడ వాంబే కాలనీ రోడ్డులో గల సుద్దగెడ్డ వద్ద సుమారు 300 ఇళ్లు ఈ నెల 12న అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నారు. వీటిని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా అప్పగించనున్నట్టు 6వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక, 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్ సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, 6వ వార్డు గౌరవ అధ్యక్షుడు డాక్టర్ గాదే రోశిరెడ్డి బుధవారం సమావేశంలో తెలిపారు.

అంబేడ్కర్ మార్గంలో ముఖ్యమంత్రి జగన్



సంతపేట సామాజిక భవనం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

తగరపువలస: మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చూపిన నవ సమాజ స్థాపనవైపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేసి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జగనన్న కాలనీల నిర్మాణం ద్వారా వారి ఆశయాల సాధనకు కృషి చేసి విజయం సాధించారన్నారు. సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఈ నెల 19న విజయవాడలో అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరించనున్న సందర్భంగా చెరకుపల్లి అవంతి విద్యాసంస్థల ఆడిటోరియంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నివర్గాలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆయన మార్గంలో నడవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ యూత్ అధ్యక్షుడు ముత్తంశెట్టి శివ నందీష్, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, కె.రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వైఎస్సార్ సీపీ మండలాల అధ్యక్షులు గాడు శ్రీను, కోరాడ లక్ష్మణరావు, మండల సచివాలయాల అధ్యక్షుడు సరగడ రఘునాథ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



బొగ్గురోడ్డు సచివాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు, సిబ్బంది నివాళి



నమ్మివానిపేటలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అంబేడ్కర్ హైస్కూల్ వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది

- సంతపేటలో సచివాలయ సిబ్బంది, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్ జీవీ రమణ, సృజన, బొగ్గురోడ్డు సచివాలయంలో 2వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, బింగి హరికిరణ్ రెడ్డి, జీరు సుజాత, సరగడ శివాంజనేయరెడ్డి, మునకాల ఆదినారాయణ, జీరు శ్రీనివాసరెడ్డి, నమ్మివానిపేట సచివాలయం వద్ద శిల్లా వంశీరెడ్డి, సచివాలయ సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం



మారికవలసలో కిట్లతో క్రీడాకారులు



ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాంబాబు, ఇతర నాయకులు



చిట్టివలస బంతాట మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: క్రీడల కారణంగా వివిధ గ్రామాలు, ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా చిట్టివలస బంతాట మైదానంలో బుధవారం ఆయన కబడ్డీ, క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేసి, పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులను ప్రోత్సహించారన్నారు. నియోజకవర్గంలోని యువతీ యువకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆంధ్రలో శ్రీకాకుళం క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్, భీమిలి జెడ్పీ బి.రాము, ఎంపీడీవో జానకి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎలమంచిలి సూర్యనారాయణ, అక్కరమాని రామునాయుడు, శిల్లా కరుణాకరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, కొప్పల ప్రభావతి, ఉప్పాడ నాగేశ్వరరావు, జీవీ రమణ, కొప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

కొమ్మాది: జీవీఎంసీ 5వ వార్డు మారికవలస సచివాలయ సమీపంలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోందని, పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వైఎస్సార్ సీపీ 5వ వార్డు ప్రధాన కార్యదర్శి ముచ్చు రామారావు యాదవ్ తెలిపారు. బుధవారం పోటీల్లో పాల్గొన్న వారికి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ కిట్లు అందజేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా క్రీడారంగంలో యువతను ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు బోయి సూరెడ్డి, సచివాలయ సెక్రటరీ కమల్‌బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన పద్మనాభం జట్టు సభ్యులు, నిర్వాహకులు

పద్మనాభం: క్రీడలు ఆడడం వల్ల మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. రెండు రోజులు జరగనున్న మండల స్థాయి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను బుధవారం గోస్తనీ విద్యాపీఠ్‌లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ యువతీ, యవకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారన్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ప్రభాకరరావు, ఎంఈవో పి.రమణ, ఈవోఆర్డీ కిశోర్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు తాలాడ పద్మనాభం, బోని సన్యాసినాయుడు, గంగిరెడ్ల పద్మనాభస్వామి, పాల్గొన్నారు.

- వాలీబాల్ పోటీల్లో పద్మనాభం పంచాయతీ టీమ్ తొలిస్థానం కైవశం చేసుకుంది. ఈ పోటీల్లో 16 టీమ్‌లు పాల్గొన్నాయి. నేరెళ్లవలస, పద్మనాభం పంచాయతీ టీమ్‌లు ఫైనల్ ఆడగా పద్మనాభం జట్టు విజేతగా నిలిచింది.

ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు



ప్రజాప్రతినిధులకు సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

తగరపువలస: సచివాలయ, వలంటీర్ వ్యవస్థను చూసి చంద్రబాబు, పవన్ ఉలిక్కి పడుతున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చెరకుపల్లి అవంతి కళాశాలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు సంక్రాంతి కానుకలో భాగంగా ఎమ్మెల్యే బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి కష్టకాలంలో కూడా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అందించిన సేవలను ప్రధాని మోడీ కొనియాడారని గుర్తు చేశారు.

ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. భీమిలి నియోజకవర్గంలో అయిదేళ్లలో సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.2 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. 35వేల మందికి ఇంటి పట్టాల పంపిణీ, చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికుల సమస్య పరిష్కరించామన్నారు. త్వరలో వలంటీర్, సచివాలయ సిబ్బంది వేతనాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంచుతారన్నారు. రానున్న కాలంలో భీమిలి అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, అవంతి విద్యాసంస్థల కార్యదర్శి ఐ.శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జెమ్-24 ప్రారంభం



కొమ్మాది: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఎక్సలెన్స్ మీట్ – 2024 కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలతోపాటు పాశ్చాత్య గీతాలు, నృత్యాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.